క్లుప్తంగా

పోలింగ్ కేంద్రాల పరిశీలన



పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీఓ హేమలత

పార్వతీపురంటౌన్: రానున్న ఎన్నికల నేపథ్యంలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆర్డీఓ, పార్వతీపురం ఎన్నికల అధికారి హేమలత ఆదేశించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను శనివారం ఆమె పరిశీలించారు. ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, విద్యుత్, ర్యాంపులు, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం పోలింగ్‌కు సంబంధించిన సామగ్రిని పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఆమె వెంట తహసీల్దార్ కె.ఆనందరావు, ఆర్ఐ రామకృష్ణ ఉన్నారు.

మండల సమావేశం వాయిదా

మక్కువ: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. కోరం లేకపోవడంతో వాయిదా వేసినట్లు ఎంపీడీఓ పి.దేవకుమార్ తెలిపారు. తదుపరి సమావేశం నిర్వహణపై సభ్యులకు సమాచారం అందిస్తామన్నారు.

విద్యుత్ సరఫరా పునరుద్ధరణ

మక్కువ: మండలంలో శుక్రవారం సాయంత్రం ఈదురుగాలులుతో కూడిన వర్షానికి పలుచోట్ల చెట్టుకొమ్మలు విరిగిపడటంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. విద్యుత్‌శాఖ సిబ్బంది తక్షణమే స్పందించి చెట్టుకొమ్మలు తొలగించి, లైన్లు సరిచేశారు. యుద్ధప్రాతిపదికన విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులు చేపట్టారు.

అల్లర్లకు పాల్పడితే కేసులు



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై ఎం.రాజేష్

సీతానగరం: సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలంతా సహకరించాలని ఎస్సై ఎం.రాజేష్ కోరారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన, గ్రామాల్లో అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నించినా కేసులు నమోదు చేయనున్నట్లు చెప్పారు. మండలంలోని బల్లకృష్ణాపురం గ్రామంలో శనివారం రాత్రి ఎన్నికల ప్రవర్తన నియమావళిపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకున్నా చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఇది పేదల మేనిఫెస్టో



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టో పేదల కోసమే. వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తే రాష్ట్రంతో పాటు ప్రతీ కుటుంబం బాగుపడుతుందనేదే జగనన్న ఉద్దేశం. ఆయన మహిళా పక్షపాతి అని మరోమారు నిరూపించారు. వైఎస్సార్‌సీపీ విడుదల చేసిన మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యం. చెప్పారంటే.. చేస్తారంతే అన్న తీరున జగన్‌మోహన్ రెడ్డి మేనిఫెస్టోలో అంశాలను నేటి పరిస్థితులకు అనుగుణంగా సిద్ధం చేశారు. అమలు కాని, ప్రజలను మభ్యపెట్టే అంశాలకు తావులేదు. గతంలో ఇచ్చిన హామీలను మరింత మెరుగు పరుస్తూ తాజా స్థితిగతులకు అనుకూలంగా అంశాలను ప్రజల ముందర ఉంచారు. ఇది ఆమోదయోగ్యమైన మేనిఫెస్టో.

– అలజంగి జోగారావు, ఎమ్మెల్యే, పార్వతీపురం

అన్ని వర్గాలకు మేలు చేసే మేనిఫెస్టో



వైఎస్సార్‌సీపీ ప్రకటించిన మేనిఫెస్టో ప్రజా మ్యానిఫెస్టో. పేద, మధ్య తరగతి, అగ్రవర్ణ పేదల అభ్యున్నతికి బాటలు వేసేదిగా ఉంది. జగన్‌మోహన్‌రెడ్డి ఈ మ్యానిఫెస్టోను తప్పక అమలు చేస్తారని నమ్మకం మాకు ఉంది. గత టీడీపీ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా ప్రజలందరినీ మోసం చేసి ప్రజా విశ్వాసాన్ని కోల్పోయింది. ప్రజలకు అండగా నిలుస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి మరలా ముఖ్యమంత్రి కావడం ఖాయం. ఈ మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేయడం తథ్యం.

– బద్నాన ప్రమీల, ఎంపీపీ, పాచిపెంట

లచ్చయ్యపేటలో ఐదేళ్లలో ఎంతో మార్పు

- లక్షలాది రూపాయలతో గ్రామంలో మౌలిక వసతుల కల్పన
- దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం
- ఆనందం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు



చర్చికు వెళ్లే మార్గంలో నిర్మించిన సీసీరోడ్డు



పైపులైన్ పనులు చేపడుతున్న దృశ్యం



సీసీ కాలువలపై వేసిన పలకలు



పాఠశాలలో విద్యార్థుల కోసం నిర్మించిన మరుగుదొడ్లు



గ్రామంలో నిర్మించిన ఓవర్ హెడ్‌ట్యాంక్



సుందరంగా రూపుదిద్దుకున్న పాఠశాల

సీతానగరం: మహాత్మా గాంధీ కలలుకన్న గ్రామ స్వరాజ్య స్థాపన దిశగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పాలన అందించింది. ఐదేళ్ల పాలనలో గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేసింది. సీసీ రోడ్లు, కాలువలు, తాగునీరు, విద్యుత్ వీధి దీపాలు, తదితర మౌలిక సదుపాయాలు కల్పించడంతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయి. ఐదేళ్ల కిందటి వరకు మండలంలోని లచ్చయ్యపేట గ్రామంలో కనీస సదుపాయాలు లేక ప్రజలు అవస్థలు పడేవారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామంలో లక్షలాది రూపాయలు ఖర్చుచేసి పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కావడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాభివృద్ధికి సహకరించిన ప్రభుత్వానికి తామంతా మద్దతుగా నిలుస్తామని అంటున్నారు.

- తాగునీటి సమస్య పరిష్కారానికి జలజీవన్ మిషన్ నిధులు రూ.5 లక్షలతో ఇంటింటికీ తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేయడం జరిగింది.
- నాడు–నేడు కింద రూ.19 లక్షలతో గ్రామంలోని పాఠశాలలో అదనపు భవనాలు, వంటగది నిర్మాణం, తాగునీటి సౌకర్యం, ఆటస్థలం అభివృద్ధి వంటి పనులు చేపట్టారు.
- లచ్చయ్యపేట, గుమ్మిడివరం గ్రామాల ప్రజలకు పూర్తిస్థాయిలో తాగునీరు సరఫరా చేసేందుకు రూ.5 లక్షలతో రక్షిత మంచినీటి పథకాన్ని నిర్మించారు.
- గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించడం జరిగింది.
- గ్రామంలో రూ.2.93 లక్షలతో విద్యుద్దీకరణ పనులు చేపట్టారు. అలాగే రూ.11 లక్షలతో సీసీ కాలువల నిర్మాణం, పైకప్పులు ఏర్పాటు చేశారు.
- జగనన్న కాలనీలో 55 మంది పేదలకు ఇళ్ల స్థలాలు సమకూర్చారు.

మహిళలందరికీ సంక్షేమ పథకాలు..



జగనన్న ప్రభుత్వంలో గ్రామంలో మహిళలందరికీ ఏదోరూపంలో సంక్షేమ పథకాలు అందాయి. అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, గోరుముద్ద పథకాలతో ఏ చింతా లేకుండా మా పిల్లల్ని చదివించ గలుగుతున్నాం. సంక్షేమ పథకాలతో మా కుటుంబాల ఆర్థిక పరిస్థితి మెరుగుపడింది. జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి అయితే మా కష్టాలు తీరుతాయన్న నమ్మకం ఉంది. మేమంతా జగనన్నకు రుణం తీర్చుకుంటాం.

– మామిడి ఆశాజ్యోతి, వెలుగు వీఓఏ, లచ్చయ్యపేట

ఎమ్మెల్యే జోగారావు సహకారంతోనే..



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్యే అలజంగి జోగారావు సహకారంతో ప్రజల అవసరాలకు అనుగుణంగా గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. లచ్చయ్యపేట, గుమ్మిడివరం గ్రామాల్లో ప్రజలకు అత్యవసరమైన తాగునీరు, రహదారులు, విద్య, నాణ్యమైన విద్యుత్, ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అమలు చేయడంతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయి. అర్హులైన వారందరికీ జగనన్న కాలనీలో ఇళ్లపట్టాలు మంజూరయ్యాయి. ఇంతటి అభివృద్ధికి తోడ్పడిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో ఎమ్మెల్యేగా రెండోసారి పోటీస్తున్న జోగారావుకు ఓట్లు వేసి గెలిపించాలి.

– చింతాడ కృష్ణ, సర్పంచ్, లచ్చయ్యపేట

ఫ్యాన్ గుర్తుపై ఓటేసి సంక్షేమ పాలనకు పట్టం కట్టండి



రాజన్నదొరకు హారతిస్తున్న మహిళలు



అమ్మవారికి పూజలు చేస్తున్న రాజన్నదొర

- ప్రజలకు మంచి చేసింది జగన్‌మోహన్ రెడ్డి, మోసం చేసింది చంద్రబాబు
- సాలూరులో డిప్యూటీ సీఎం రాజన్నదొర ప్రచారం

సాలూరు: రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ప్రజా సంక్షేమ పాలనకు పట్టం కట్టాలని, జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని డిప్యూటీ సీఎం, సాలూరు అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పీడిక రాజన్నదొర ఓటర్లను అభ్యర్థించారు. పట్టణంలోని 6వ వార్డు కోటవీధి, శివాలయం వీధిలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా స్థానిక అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వార్డులో పర్యటించిన ఎమ్మెల్యేకు మహిళలు, స్థానికులు పూలమాలలు వేసి, హారతులు ఇచ్చి ఆత్మీయ స్వాగతం పలికారు. ఐదేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమాన్ని, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. అన్ని వర్గాలకు మంచి చేయడమే సీఎం జగన్ అజెండా అని, పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించారని గుర్తుచేశారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసి, ఇప్పుడు ఎన్నికలు రావడంతో బూటకపు హామీలతో మరోసారి చంద్రబాబు ప్రజల మధ్యకు వస్తున్నారని, ఆయన మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. మీకు మంచి జరిగిందని అనిపిస్తే ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా తనూజా రాణిని భారీ మెజార్టీతో గెలిపించి, సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు నాయిబ్రాహ్మణులు రాజన్నదొరకు ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. జై జగన్, జై రాజన్నదొర నినాదాలతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. కార్యక్రమంలో పార్టీ నాయకులు వంగపండు అప్పలనాయుడు, జర్జాపు ఈశ్వరరావు, నీలిమ, సూరిబాబు, గిరి రఘు, రాపాక మాధవరావు, పిరిడి రామకృష్ణ, రవి, పలువురు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.



రాజన్నదొరను సన్మానిస్తున్న నాయిబ్రాహ్మణులు



ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను కోరుతున్న డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర

సీఎం జగన్‌తోనే సుపరిపాలన

- ప్రతీ గడపకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌దే..
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే జోగారావు



పట్టణంలో 17వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జోగారావు



జిల్లేడువలసలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే జోగారావు



సీతానగరం: ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేయాలని చేతులు జోడించి అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు

పార్వతీపురంటౌన్: సంక్షేమ పథకాలను వలంటీర్ల ద్వారా డోర్ డెలివరీ చేయించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. పట్టణంలోని 17వ వార్డుతో పాటు, మండలంలోని జిల్లేడువలస, అడారు, డీకేపట్నం గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఐదేళ్లలో అందించిన సంక్షేమాన్ని, చేసిన అభివృద్ధిని వివరించారు. స్థానిక సమస్యలను తెలుసుకుని, వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందించినన్ని సంక్షేమ పథకాలు గతంలో ఏ ప్రభుత్వమూ కూడా అందివ్వలేదని, ఈ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.

చంద్రబాబు విషపూరిత కుట్రలు

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి ప్రజల నుంచి విశేష మద్దతు లభిస్తోందన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పొందిన లబ్ధిదారులు ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అవ్వాతాతల పింఛన్ల విషయంలో చంద్రబాబు, నిమ్మగడ్డ రమేష్ కోర్టుకు వెళ్లి విషపూరిత కుట్రకు దారి తీశారన్నారు. రానున్న రోజుల్లో అవ్వాతాతల ఉసురు చంద్రబాబు కూటమికి తగులుతుందన్నారు. పట్టణంలో చేపట్టిన ప్రచార కార్యక్రమంలో ఏపీ టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్, కోయ్యన శ్రీవాణి, మున్సిపల్ చైర్‌పర్సన్ బోను గౌరీశ్వరి, వైస్ చైర్మన్ యిండుపూరు గున్నేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు కోండపల్లి బాలకృష్ణ, ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, జేసీఎస్ కన్వీనర్ గోర్లి మాధవరావు, స్థానిక వార్డు ఇన్‌చార్జ్ గొల్ల పద్మజ, వెంకటరమణ, సచివాలయ కన్వీనర్లు మరడాన తవిటి నాయుడు, రాజు, శోబన్ బాబు, లతోపాటూ వివిధ వార్డుల కౌన్సిలర్‌లు, నాయకలు కార్యకర్తలు పాల్గొన్నారు. మండలంలో చేపట్టిన ప్రచార కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మి రమేష్, ఏఎంసీ చైర్మన్ ఎం.భాగ్యశ్రీ, జెడ్పీటీసీ బలగ రవణమ్మ, వైస్ ఎంపీపీ సిద్ధా జగన్నాథరావు, బంకురు రవికుమార్, నాగేశ్వవరావు, చంద్రశేఖర్, జక్కు ప్రవీణ్, దాబ్బన్న, కాపారపు సత్యం, యాండ్రాపు తిరుపతిరావు, మడక విశ్వనాథం, తీళ్ల శివున్నాయుడు, జిల్లా పార్టీ సెక్రటరీ వి.గురుద్రాజు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తకు ఓటు వేయండి

సీతానగరం: సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని ఎమ్మెల్యే అలజంగి జోగారావు కోరారు. మండలంలోని కొత్తవలస, గెడ్డలుప్పి గ్రామాల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ 59 నెలల పాలనలో అన్ని వర్గాలకు మేలు జరిగిందన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందాయన్నారు. సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందిన ప్రతి ఒక్కరూ ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని, జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. కొత్తవలస, గెడ్డలుప్పి గ్రామాల్లో దీర్ఘకాలంగా అసంపూర్తిగా ఉన్న వంతెన పనులతో పాటు ఇంటింటికీ తాగునీటి కుళాయిలు, సీసీరోడ్లు, కాలువలు, సచివాలయం, ఆర్‌బీకే భవనాల నిర్మాణం, తదితర అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. తనకు మరోసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే కొత్తవలస, గెడ్డలుప్పి గ్రామాలతో పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎం.బాబ్జీ, పార్టీ సీనియర్ నాయకుడు బి.శ్రీరాములునాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు బి.చిట్టిరాజు, స్థానిక ఎంపీటీసీ కె.సత్యనారాయణ, మండల నాయకులు పి.ఈశ్వరనారాయణ, అప్పారావు, అప్పలనాయుడు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బంగారు భవిష్యత్ కోసం ఫ్యాన్‌కు ఓటు వేయండి

- తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్

బలిజిపేట: మీకు బంగారు భవిష్యత్ కావాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలని తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ కోరారు. మండలంలోని సుబద్ర గ్రామంలో శనివారం ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. భావితరాల భవిష్యత్ బాగుండాలని ఆలోచించే వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోమన్‌రెడ్డి అని అన్నారు. నవరత్న పథకాలతో ప్రతీ గడపలో సంతోషాలు నింపారని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచారని అన్నారు. మహిళల అభ్యున్నతికి, వారి ఆత్మగౌరవాన్ని పెంచేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేసిందన్నారు. సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే తిరిగి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని, అందుకోసం రానున్న ఎన్నికల్లో ప్రజలంతా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా జోగారావును, ఎంపీగా తనూజారాణిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ సింహాచలమమ్మ, ఎంపీటీసీ పి.లత, పార్టీ మండల అధ్యక్షుడు మురళీకృష్ణ, ఎంపీపీ నాగమణి, జడ్పీటీసీ ఎ.రవికుమార్, దాసరి కార్పొరేషన్ చైర్‌పర్సన్ రమాదేవి, మండల ఉపాధ్యక్షుడు సాయిరాం, వైఎస్సార్‌సీపీ మండల మహిళా సంఘం అధ్యక్షురాలు దుర్గేశ్వరి, మహిళా కమిషన్ మాజీ మెంబర్ కె.శ్రీవాణి, సర్పంచ్‌లు విజయ, ఆర్.శ్రీనివాసరావు, కె.కృష్ణమూర్తినాయుడు, జి.సింహాచలంనాయుడు, కె.రజని, జి.త్రినాథరావు, రామగోపాలనాయుడు, ఆర్.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో మహిళకు గాయాలు

జియ్యమ్మవలస: మండలంలోని బాసంగి పంచాయతీ ఎం.హరిపురం గ్రామానికి చెందిన గొడబ సరోజని (55) కుక్క కాటుకు గురై ఆస్పత్రి పాలైంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు... సరోజని శనివారం ఉదయం కాలకృత్యాల నిమిత్తం బయటకు వెళ్లగా ఒకేసారి నాలుగు కుక్కలు ఆమెపై పడి కాటేసాయి. చేసిది లేక అరవగా గ్రామస్తులు అంతా వెళ్లగా పారిపోయాయి. శరీరమంతా కరవగా వెంటనే చినమేరంగి సీహెచ్‌సీకి తరలించి ప్రథమ చికిత్స చేసినప్పటికీ గాయాలు తీవ్రంగా ఉండడంతో పార్వతీపురం జిల్లా ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. కుక్కలు వారం రోజుల్లో ముగ్గురు మహిళలపై దాడి చేసాయని, వాటిని తరలించే ఏర్పాట్లు చేయకపోతే రోజూ కుక్క కాటుకు గురవ్వాల్సిందేనని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



గాయపడిన సరోజని

అబద్ధాల చంద్రబాబుని నమ్మొద్దు

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ రెడ్డి పద్మజ



గడివలసలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న రెడ్డి పద్మజ

సాలూరు రూరల్: అబద్ధాలే అజెండాగా ప్రజలను మోసం చేస్తున్న తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు మాటలు నమ్మొద్దని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ రెడ్డి పద్మజ అన్నారు. కరాసువలస పంచాయతీ గడివలస గ్రామంలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు చేసిన మోసాలను, జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను, అభివృద్ధిని వివరించారు. గడపగడపకు సంక్షేమ పాలన అందుతోందన్నారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకునేందుకు, సంక్షేమ పాలన కొనసాగించేందుకు రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి రాజన్నదొరను భారీ మెజార్టీగా గెలిపించుకుని జగనన్నకు కానుకగా ఇద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శివరాంపురం ఎంపీటీసీ కళ్లేపల్లి త్రినాథనాయుడు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై తస్మాత్..



ఎస్ఆర్.పేటలో వడదెబ్బపై మహిళలకు అవగాహన కల్పిస్తున్న డీఎంఓ జగన్‌మోహన్‌రావు

గరుగుబిల్లి: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి (డీఎంఓ) డా.టి.జగన్‌మోహన్‌రావు అన్నారు. మండలంలోని పెదగుడబ పంచాయతీ ఎస్ఆర్ పేటలో ఆకస్మికంగా శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి జ్వర లక్షణాలతో ఎవరైనా బాధపడుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఫీవర్ సర్వెలెన్స్ సర్వే చేపడుతున్నారా లేదా అని సిబ్బందిని ప్రశ్నించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నందున వడదెబ్బకు గురికాకుండా ఉండేలా నీరు, మజ్జిగ, నిమ్మరసం, ఓఆర్ఎస్ తదితర ద్రావణాలు అధికంగా తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లల ఆరోగ్య రికార్డులను పరిశీలించారు. పిల్లలకు నీరు, గ్లూకోజ్ ద్రావణం తాగిస్తుండాలన్నారు. ఐరన్ సిరప్ క్రమం తప్పకుండా వారానికి రెండుసార్లు వేయించాలన్నారు. అలాగే 104లో మందులను, ఈసీజీ పరికరాలను తనిఖీ చేశారు. ఆయన వెంట వైద్యులు ఎస్.సంతోష్, ఈఓ సత్తిబాబు తదితరులున్నారు.